COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 12, 2016.

## రాష్ట్రంలో సెక్షన్ 30 ఉపసంహరించాలి

రాష్ట్రవ్యాపితంగా సెక్షన్ 30 అమల్లో వుంటుందని అందువల్ల సభలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు నిర్వహించరాదని డి.జి.పి చేసిన ప్రకటన నిరంకుశ చర్య. దీన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

ప్రజా సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టినా కాంట్రాక్టు వర్కర్లు, దీనసరి కూలీలకు చట్టాల్ని అమలుచేయకపోయినా అడగరాదనన్నది ప్రభుత్వమే చెప్పడం చట్ట విరుద్ధం. ప్రజలు తమ సమస్యలపై శాంతియుతంగా నిరసనలు తెలపడానికి కూడా ప్రభుత్వం అనుమతించడం లేదు. ఏకపక్షంగా ప్రజలగొంతు నొక్కేస్తున్నది. ఇప్పటికే పశ్చిమగోదావరి జిల్లా తుందుర్రు, తూర్పుగోదావరి జిల్లా పంపాదిపేట తదితర ప్రాంతాల్లో నెలల తరబడి 144 సెక్షన్ విధిస్తూ ప్రజల ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగిస్తున్నా అడగకూడదన్నమాట. ఇప్పుడు రాష్ట్రవ్యాపితంగా సెక్షన్ 30 విధించడమంటే రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుమతించకపోవడమే. ఇది చట్ట విరుద్ధం. ప్రజాతంత్రవాదులు ప్రభుత్వ చర్యలను ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. తక్షణమే సెక్షన్ 30ను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి